
# చీమలు

హారర్ స్టోరీ



మూలకథ : కార్ల్ స్టీఫెన్సన్

## ప్రపంచ కథాసాహిత్యంలోని ఇరవై ఆణిముత్యాలలో ఇదొకటి

బ్రెజిల్ దేశంలోని ఒక మారుమూల గ్రామంలో కొన్ని మైళ్ళు విస్తరించిన వ్యవసాయ క్షేత్రమది. లైనింజెన్ అనబడే ఒక సాహసీకుడు, స్థానిక ఆదివాసీల సాయంతో, అడివిని నరికి, నేలను చదును చేసి సాగు చేస్తున్నాడు.

ఒకనాడు, లైనింజెన్ మొక్కజొన్న కండె సైజున్న చుట్టను కాలుస్తూ మెట్ల మీద కూచున్నప్పుడు, ఆ ప్రాంతపు జిల్లా అధికారి వచ్చి పిడుగులాంటి వార్త ఒకటి చెవిన వేశాడు.



"నేను కళ్ళతో చూసిందే చెబుతున్నాను. చీమల దండు బయలుదేరింది. అది దారి తప్పకపోతే, తప్పుతుందనే ఆశ లేదు. రెండు రోజుల్లో నీ పొలం పొలిమేరలకు చేరుకుంటుంది.

"నా క్షేమం కోరి ఇంత దూరం వచ్చినందుకు థాంక్స్. తోడేళ్ళ గుంపు దాడి చేసినప్పుడు కూడా నేను పారిపోలేదు. చీమలకు భయపడతానా?'' అన్నాడు లైనింజెన్ గుండెల నిండా పొగ పీల్చుకొని.

"లైనింజెన్, నీకు పిచ్చెక్కింది. లేదా ఇక్కడి చీమల గురించి నీకేమీ తెలియదని అనుకోవాలి. చూడడానికవి క్షుద్రకీటకాలే కావచ్చు కాక. కాని అవి ఇక్కడికి చేరుకున్న తరువాత చూడు. మృత్యుదేవత నడిచి వచ్చినట్టుగా ఉంటుందా దృశ్యం. ప్రళయం వచ్చినా బతికి బయట పడొచ్చేమోగానీ చీమల దండు బారి నుంచి తప్పించుకోవడం అసాధ్యం. రెండు మైళ్ళ పొడవు, రెండు మైళ్ళ వెడల్పున్న సైన్యమది. మనుషుల సైన్యంలో కొందరు బద్ధకస్తులుంటారేమోగాని చీమల్లో అలా కాదు. ప్రతి ఒక్క చీమా ఆత్మాహుతికి సిద్ధపడే ముందుక్కదులుతుంది. అవి దాడి చేశాయంటే కనురెప్పపాటులో, ఒక బలిసిన దున్న కూడా అస్తిపంజరంగా మారుతుంది. ఒక్క పిసరు మాంసం మిగలకుండా తినేస్తాయి. నువ్వు వెంటనే ప్లాంటేషన్ ఖాళీ చెయ్యకపోతే, తరువాత మేం నీ అస్తికలను మాత్రమే ఖననం చెయ్యాల్సి వస్తుంది'' అన్నాడు అధికారి.

"తుఫానులు రానీ, ప్రళయాలు రానీ మరెన్ని రకాల ప్రమాదాలు కట్టకట్టుకుని వచ్చినా సరే, నేనిక్కడ నుంచి కదలను. మనుషులు, జంతువులు, కీటకాలు, ప్రకృతి శక్తులు ఏవైనా సరే దేన్నైనా ఎదిరిస్తాను. ఈ అడవిలో వ్యవసాయం ప్రారంభించినప్పుడు, అన్నింటికీ తెగించే ఇక్కడకు వచ్చాను.''

"చెప్పవలసింది చెప్పాను. ఇక నీ ఇష్టం. కానీ నీతో పాటు నాలుగు వందల మంది కూలీలు కూడా ఉన్నారు. వాళ్ళ ప్రాణాలక్కూడా ముప్పుంది. చీమల సంగతి తెలియని మూర్ఖుడివి నువ్వు.''


గేటు దాకా వచ్చి అధికారిని సాగనంపాడు లైనింజెన్. అతనికర్థం కానిదొక్కటే. చీమల గురించి అంత హెచ్చరించడమెందుకు? పొలం పనులు ప్రారంభించిన కొత్తలో, వాటి వల్ల భారీ నష్టమే జరిగింది. ఈ మూడేళ్ళలో తను క్షామ పరిస్థితులూ చూశాడు. వరదలొచ్చి పొలం మునిగిపోవడం చూశాడు. మిడతల దండ్లు, క్రూరమృగాలు వస్తే ఎదుర్కొన్నాడు. ఎన్ని అవాంతరాలొచ్చినా నిలదొక్కుకుని వాటిని అధిగమించగల శక్తి మనిషికుందని అతని నమ్మకం. సమస్యలంటే మనిషి ధైర్య సాహసాలకు పరీక్ష. దైవ నిర్ణయం కాదు. ఎవరి అదృష్టాన్ని వారే తమ చర్యల ద్వారా రాసుకుంటారు.

అడవిని నరకటంతో వచ్చిన ఇబ్బందులతో పోలిస్తే ఇవి ఏపాటివి. బ్రెజిల్ అరణ్యాలలో ప్రవేశిచామంటే ప్రాణాల మీద ఆశవదులుకోవడమేనని అందరికీ తెలుసు. ధైర్యం, సాహసం, ఆధునిక విజ్ఞానం, పరిశ్రమ కలిస్తే ప్రకృతి శక్తుల్ని అధిగమించడం అసాధ్యమేమీ కాదు. మూడునాలుగేళ్ళ తర్వాత ఇప్పుడు బంగారు పంటలు పండుతున్నాయి. లాభాల సంగతి సరే, జనాభాలో కొందరికన్నా తన వల్ల ఆకలి తీరుతున్నది గదా. చీమలు యుద్ధం ప్రకటిస్తే, తను వాటిని నాశనం చెయ్యక వదులుతాడా!

ఆ సాయంత్రం, కూలీలందర్నీ పిలిచి సమావేశం ఏర్పాటు చేశాడు. పుకార్లు విని వాళ్లు భయపడటమెందుకు? ప్రమాదం ముంచుకొస్తున్నదని తనే ప్రకటించాడు. "చీమల సైన్యం కదలివస్తున్నది పండిన పంటను నాశనం చెయ్యడానికి. అడ్డొచ్చిన మనుషుల్నీ, జంతువుల్నీ కొరుక్కుతిని, తెల్లగా మెరిసే ఎముకలు మాత్రం వదలటానికి'' కూలీలు భయపడ్డారు. కానీ వాళ్ళకు తమ యజమాని శక్తి సామర్థ్యాల మీద నమ్మకముంది.

మరునాడు మధ్యాహ్నం సైన్యం సమీపిస్తుందన్న సంకేతాలతో, ప్లాంటేషన్‌లో కదలికలు మొదలైంది. గుర్రాలు సకిలిస్తూ అసహజంగా ప్రవర్తించాయి. నేల మీద కాళ్లు నిలవలేదు. మృత్యు భయం మనుషులకే కాదు, జంతువులకూ ఉంటుంది.

మరి కాసేపట్లో అవి కట్టు తెంచుకోవడానికి ప్రయత్నించాయి. పొలం పొలిమేరల్లో అడవిలో సంచరిస్తున్న దుప్పలు, దున్నలు వగైరా సాధుజంతువులతో పాటు పులులు, చిరుతలు కూడా భయంతో పరిగెత్తాయి. ఇప్పుడవి వేటాడే క్రూరమృగాలు కావు. ప్రాణాల కోసం పరుగులు తీస్తున్న పిరికిపందలు. కొండముచ్చులు, చెట్టు నుంచి చెట్టుకు దూకి ఆత్మరక్షణ కోసం ప్రయత్నించాయి. ఇక నేలలో దాగిన ఎలుకలు, పాములు, బల్లుల సంగతి చెప్పనేల! ప్రాణం మీద తీపి లేని జీవి



ఉండదు గదా!

మరి కుందేళ్ల సంగతేమిటి? అవి నేరుగా ఇళ్లల్లో వచ్చి దాక్కున్నాయి. విశాలమైన పొలాన్నీ, వివిధ జంతువుల్నీ, గుర్రాల్నీ, నాలుగు వందల మంది కూలీల్ని, తననూ రక్షించుకోవాలి. ఆలోచన తర్వాత ఆచరణకు సిద్ధపడ్డాడు. లైనింజెన్.

ప్లాంటేషన్‌కు ఒకవైపు కొండలున్నాయి. మిగతా మూడు వైపులా కాలువ ప్రవహిస్తున్నది. కొండ దిగువన కూడా నీటి రిజర్వాయర్ ఒకటి కట్టించాడు. మొదట దాన్ని పూర్తిగా నింపాలి. మూడువైపులా గుర్రపునాడాలా ప్రవహిస్తున్న కాలువ, చీమల్ని కొంత వరకూ నిరోధించగలదు. ప్రస్తుతం దాని వెడల్పు పన్నెండు అడుగులు. ఎక్కువ లోతు లేదు. ఈ కాలువ నదిలో కలుస్తున్నది. నది నీరు ఇటు వైపు ప్రవహిస్తే కాలువ పొంగుతుంది. అందుకోసం అత్యవసరంగా ఒక ఆనకట్ట నిర్మించాలని ఆదేశించాడు లైనింజెన్. అంటే నలువైపులా కందకం ఏర్పడుతుంది. అదే తన రక్షణ వలయం. కానీ...చీమలు పడవ ప్రయాణం చేసి మరీ వస్తాయా? ఆ మాటకే నవ్వుకున్నాడు లైనింజెన్. కీడెంచి మేలెంచమన్నారు. కాలవ దగ్గర చింత తోపుంది. ఆ చెట్లను నరికి నీటికి అడ్డుగా వేశాడు. ఇవన్నీ ముందస్తు జాగ్రత్త చర్యలు.

స్త్రీలనూ, పిల్లలనూ కొన్ని మైళ్ల దూరానికి తరలించాడు. చీమల బెడద తగ్గిన తర్వాత తిరిగి వస్తారు. వాళ్ల క్షేమం కోసమే కాదు. సంక్షోభ సమయాల్లో వాళ్లు అడ్డంకిగా కూడా తయారవుతారు. యుద్ధం ఎంత భయంకరంగా జరిగినా, స్త్రీలూ, పిల్లలూ దాని వల్ల ఇబ్బంది పడకూడదు. అదే యుద్ధ ధర్మం.

ఒక సన్నటి కాలవ తవ్వి కందకానికి ఈవల రెండవ రక్షణ వలయం తయారు చేసి దాన్ని మూడు టాంకుల పెట్రోలుతో నింపాడు. ఒక వేళ శత్రువులు కందకం దాటినా ఇక్కడ అవి మాడి మసి కావలసిందే. కాలువల వద్ద మనుషుల్ని కాపలా పెట్టాడు. చీమలు కనిపించగానే వాళ్లు సైగ చెయ్యాలి. యుద్ధం ప్రారంభం కావడానికి మరికాస్త టైముంది.

లైనింజెన్ గుర్రమెక్కి, చుట్ట పీలుస్తూ, సైనిక కమాండర్‌లాగా ప్లాంటేషన్‌లో తిరిగాడు. ఓ గంట తరువాత చెంగు చెంగున పరిగెత్తుకొచ్చిందో దుప్పి. మంచె మీద నిల్చుని పరిశీలిస్తున్న కూలీ, చీమలు కనిపిస్తున్నాయని చెప్పాడు. కాలువ వెంట ప్రయాణం కొనసాగించాడు లైనింజెన్. జరగబోయే యుద్ధంలో ఈ మూడు మైళ్లే కీలకం. గెలుపు ఓటములను నిర్ణయించేది ఈ కాలమే. ఇరవై చదరపు మైళ్లు వ్యాపించిన మృత్యువుకూ, లైనింజెన్ చతురతకు మధ్య జీవన్మరణ పోరాటం. పొద్దు వాలింది. కొండల నీడలతో ప్లాంటేషన్ చీకటిగా మారింది. కొడవలితో వెలుగు మొక్కల్ని కోసినట్టుగా వ్యాపించింది నీడ. చీమలు వస్తున్నాయని తెలుసు. కానీ పచ్చని అడవిని భోంచేసి, కనుచూపు మేర వ్యాపించిన నల్లటి దుప్పటిని చూసి హాహాకారాలు చేశారు కూలీలు. బాణాలతో, కత్తులతో, తుపాకులతో ఎలాగ యుద్ధం చెయ్యాలి? ఏమి చేసినా ఎన్నింటినని చంపగలం? సంఖ్య కాదు ముఖ్యం. విస్తీర్ణం, వైశాల్యం. ఎటు చూసినా ఇరవై మైళ్లు వాటి మీద పరిగెత్తినా, అరనిమిషంలో మిగిలేది కేవలం ఎముకలే.

లెక్కకు మించిన అత్యంత క్రూరమైన కీటకాలు. ఇది చివరి రాత్రి కావచ్చు. తెల్లారే సరికి ఈ ప్లాంటేషన్, ఇక్కడి జంతుజాలమేదీ (మనుషులతో సహా) మిగలకపోవచ్చు. అధికారి మాట విని కొన్నాళ్ల పాటు మరో చోటికి తరలిపోయినా బాగుండేది. మానవ సైన్యంలో కొన్ని సార్లు క్రమశిక్షణ లోపిస్తుంది. చావుకు భయపడిన వాళ్లు కొందరుంటారు. కాని సైనిక శిక్షణ ఎలా ఉండాలో చీమల్ని చూసి నేర్చుకోవాలి. లక్ష చీమల్ని చంపు. పది లక్షలు చంపు. అవి నిన్ను వదలవు. ప్రాణ భయం లేకపోతే ఎవరైనా అదే చేస్తారు. రిజర్వాయర్‌ను చూసి, సైన్యం రెండుగా చీలి కుడి ఎడమల నుంచి ప్లాంటేషన్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించింది. యుద్ధం ఏకపక్షం కాదని వాటికీ తెలుసు.

బొటనవేలంత పొడుగూ, ఎరుపు, నలుపు శరీరాలతో, ముందుకు కదుల్తున్న పొడుగుకాళ్ల చీమలు ఆత్మాహుతికి సిద్ధపడినట్టు టెర్రరిస్టుల్లా ఉన్నాయి. మెరుస్తున్న ఆ నల్లని కళ్లల్లో చురకత్తుల్లాంటి చిన్ని దవడల్లో మృత్యువు భీకర రూపం ప్రతిఫలిస్తున్నది.

చీమలకు ఆలోచనా శక్తి ఉంటుందని ఎవరూ అంగీకరించరు. జంతువులకే లేని విచక్షణా జ్ఞానం క్షుద్ర కీటకాలకెలా ఉంటుంది? రిజర్వాయర్ కట్టినంత మాత్రాన నువ్వు మమ్మల్ని అడ్డుకోలేవు అంటూ కదిలివచ్చింది గండు చీమల దండు. సాయంత్రం నాల్గింటికి గుర్రపు నాడా అంచులకు చేరింది సైన్యం. మాటలు రాకపోయినా, టెలిపతీ సామర్థ్యం ఉందేమో, తాజా సమాచారం పరస్పరం చేరవేసుకుంటూనే ఉన్నాయి. మరి కాసేపట్లో సమారు వందగజాల వెడల్పు విస్తరించిన చీమలు నీళ్లలోకి దూకాయి. కొన్ని మునిగాయి. కొన్ని ఈదడానికి ప్రయత్నించాయి. కొన్ని ప్రవాహ వేగంలో కొట్టుకుపోయాయి. మరికొన్ని మునిగిపోతున్న వాటి మీదెక్కి కాలువ దాటాయి. అంటే, నీటి మట్టం మరింత పెంచాలి. ఆనకట్టుకున్న గేట్లు ఎత్తివేశారు కూలీలు. కాని అప్పటికే అనూహ్యంగా ప్లాంటేషన్‌లోకి ప్రవేశించాయి చీమలు. అసలు సమస్య కాస్త ఆలస్యంగా తెలిసినట్టుంది. నీళ్లల్లో అవి ఓ పట్టాన మునగవు.

లైనింజెన్ చీమల్ని చూశాడు. కాని అవి మృత్యువుకు మరో రూపం అని గ్రహించలేదు. క్రూరమృగాలతో, విషసర్పాలతో పోరాడిన తను చీమలకు భయపడాలా? వాటికి తెలివితేటలున్నాయనే అనుకున్నాడు, ప్రతిఘటించగల చాకచక్యం తనకూ ఉంది. చీమలు మరింత ముందుకు తరలి రాకుండా పొలమంతా పెట్రోలు పిచ్చికారీ చేయించాడు. ఆ వాసనకు అవి భయపడలేదు. ఈ భూమ్మీద మనిషి కన్నా అనేక సంవత్సరాల క్రితమే పుట్టిన జీవులు చీమలు. అవి చేసిన పోరాటాలతో పోలిస్తే మనిషి చేసినవి చాలా తక్కువ. యుద్ధ విద్యలలో ఆరితేరిందా సైన్యం.

పెట్రోలు చల్లితే ఫలితం ఉంటుంది. కానీ అప్పటికే మూడు టాంకులు కందకంలో గుమ్మరించాడు. మిగిలింది అయిదారు డ్రమ్ములు. పొలమంతా చల్ల

## తల నొప్పిగా మారిన 'కలర్స్' స్వాతి తల్లి!



సాధారణంగా హీరోయిన్లతో కన్నా వారి వెంట వచ్చే సంబంధీకులే దర్శక నిర్మాతలను ఎక్కువగా తిప్పలు పెడుతుంటారు. ఇది అందరికీ తెలిసిన విషయమే! హీరోయిన్స్ వెంట వచ్చే వారి మెయింటెన్స్ ఖర్చు, ఇతర అవసరాలన్నీ దర్శక నిర్మాతల మీదకి తోసేస్తూంటారు. ఇంతటితో ఆగకుండా, ఉత్తమనటి అవార్డు గ్రహీత, 'అష్టాచెమ్మా' హీరోయిన్ స్వాతి తల్లి డైరక్షన్ విషయంలోనూ, ఇతర విషయాల్లోను పదే పదే జోక్యం చేసుకుంటూ యూనిట్ సభ్యులను తెగ విసిగిస్తోందట! స్వాతి ముఖం చూసి ఆమెను ఏమీ అనలేకపోయినా, రోజు రోజుకీ ఆమె ప్రవర్తన శృతి మించడంతో దర్శక నిర్మాతలకు ఏం చేయాలో తోచక తలలు పట్టుకుంటున్నారట! ఈ సంగతి తెలిసిన కొందరు దర్శక నిర్మాతలు చివరికి స్వాతి దగ్గరకు వెళ్లడం కూడా మానుకున్నారట! ఇప్పటికైనా స్వాతి తల్లి తన ప్రవర్తన మార్చుకోకపోతే, స్వాతికి సినిమా అవకాశాలు రాకపోవచ్చని పలువురు అంటున్నారు.

టానికి సరిపోదు. దీనికి తోడు, కాలవ దగ్గర నిల్చున్న కూలీలు, చీమల్ని చూసి భయంతో మట్టి పెళ్లగించి వాటి మీదికి విసిరారు. ఆ ప్రయత్నంలో నీళ్ల వాళ్లమీదికి చిల్లాయి. నీళ్లతో పాటు చీమలు కూడా ఒంటి మీద వచ్చి చేరాయి. ఇంకేముంది? మాంసం కనిపిస్తే ఊరుకుంటాయా? రంపాల్లాంటి దవడల్తో ఎక్కడపడితే అక్కడ కొరికాయి. ''చేతుల్ని పెట్రోల్లో ముంచండి. పెట్రోల్తో మొహాలు కడుక్కోండి'' అంటూ అరిచాడు లైనింజన్.

కూలీల్లో భయం మొదలైంది. ఈ చీమల్లో విషం కూడా ఉంటుందట. ఒక ముసలి కూలీకి, దానికి విరుగుడు తెలుసు. కానీ, అది కూడా నాలుగు వందల మందికి సరిపోదు. ఇంకా యుద్ధం ప్రారంభం కాక ముందే చేతులెత్తేస్తున్నారు కూలీలు. ఒంటరిగా తను ఈ ప్రళయాన్ని ఎదుర్కోలేడని లైనింజెన్ గ్రహించాడు. కానీ, ఇప్పుడు పారిపోవడానికి కూడా అవకాశం లేదు. తను గె లవాలి. లేదా వాటికి ఆహారంగా మారాలి.

నీటిమట్టం మరింత పెంచాడు. కనీసం ఆ ఉధృతిలో కొన్ని కొట్టుకుపోతాయి. కాలవ మీద నల్లటి తెర కప్పినట్టుగా చీమలు కదిలిపోయాయి. కాని, గుర్రపు నాడాలాంటి కాలవ ప్లాంటేషన్ చుట్టే తిరుగుతుంది. ఎప్పుడు, ఎక్కువ నీటి వరవడి తగ్గితే అప్పుడు, అక్కడే పొలంలోకి ప్రవేశిస్తాయి చీమలు. ఎన్ని లక్షలు మరణించాయో తెలియదు. కాని ఆ సంఖ్య ఇరవై చదరపు మైళ్లలో కొన్ని అడుగులు మాత్రమే అయి ఉంటుంది.

సూర్యుడస్తమించాడు. చింతతోపు కింద చీకట్లు ముసిరాయి. కళ్లు కనిపించని పరిస్థితుల్లో ఏ పని చెయ్యాలన్నా కష్టమే. కానీ చీమలకు రాత్రి, పగలూ అన్న తేడా ఉండదు. మళ్లీ తెల్లవారేలోగా ఏం జరగబోతోంది? నిశిరేయి మెరుపు దాడిని తట్టుకోగలడా? నీళ్ల మీద ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేశాడు లైనింజెన్. హడావుడిగా భోజనం ముగించుకుని ఇరవై మైళ్ల మృత్యు శకటం కోసం నిరీక్షించాడు.

ఫ్లాంటేషన్ అంతా ఫ్లడ్ లైట్లు వెయ్యడం సాధ్యపడదు. కొన్ని వేల ఎకరాలు చీకట్లోనే ఉన్నాయి. రాత్రి గడిచేలోగా నల్లటి మృత్యువు నేల మీద పరుచుకోవడం సాధ్యమే. కానీ విచిత్రంగా ఏమీ జరగలేదు. తెల్లవారింది. అవి మరెక్కడికైనా తరలివెళ్లాయా. చింతతోపు వైపు కదిలాడు. అక్కడ మొహరించింది సైన్యం. కొన్ని వేల చెట్లుంటాయక్కడ. కాని ఇప్పుడు మిగిలినవన్నీ ఎండిన మోడులే. ఒక్క ఆకు మిగల్లేదు. చెట్ల మొదళ్లను, కొమ్మల్ని తొలిచేశాయి. తినే ప్రయత్నంలో చింతాకు కాలవలో పడింది. చీమలకు ఆ ఆకులే పడవలు. కనుచూపు మేర కాలువ నల్లగా మారింది. చీమలకు తెలివితేటలున్నాయంటే సరిపోదు. అవి మేధావులు. జీనియస్సులు. ఎటువంటి క్లిష్టపరిస్థితినైనా తమకు అనుకూలంగా మార్చుకోవడం వాటికి తెలిసినంతగా మనిషికి తెలియదు. యుద్ధం చేసే చీమలకు ఆహారం సమకూర్చి పెట్టే చీమలూ, బానిసల్లాగా సేవ చేసే చీమలూ ఉంటాయి. ముఖ్యంగా క్రమశిక్షణలో వాటికవే సాటి.

దూరంగా కదుల్తున్న ఒక నల్లటి బండను చూసి నిర్ఘాంతపోయాడు లైనింజెన్. అదేమిటి? కొమ్ములు కనిపించాయి. దగ్గరగా వెళ్లాడు. దుప్పి. కొన ప్రాణంతో గిలగిలా కొట్టుకొంటున్నది. కానీ అదెంత సేపు? రెండు మూడు నిమిషాలే. ఆ తర్వాత, ఎముకలకు పిసరంత మాంసం కూడా మిగల్లేదు. శత్రువును చంపాలనుకున్నప్పుడు చీమలు, మొదట దాని కళ్ల మీద దాడి చేస్తాయి. కళ్లు కనిపించని నిస్సహాయస్థితిలో ఎంత పెద్ద జంతువు కానీ ప్రాణాల మీద ఆశ వదులుకోక తప్పదు. ఆనకట్టకున్న గేట్లన్నీ ఎత్తేశారు. రిజర్వాయర్ ఖాళీ అయింది. కాలువలో నీటి ఉధృతి తగ్గింది. ఇక వాటిని అడ్డుకోవడం ఎవరి తరమూ కాదు. ప్లాంటేషన్ మొత్తం నాశనం కావడం తథ్యం. దాంతో పాటు అక్కడున్న మనుషులూ, జంతువులూ, చెట్టూ చేమా.

కానీ సైనిక కమాండర్ అధైర్య పడితే ఎలా?


''భయపడకండి నేనున్నాను. కాస్త ఓపిక పట్టండి. వాటినెలా నాశనం చెయ్యాలో నాకు తెలుసు'' అంటూ గాల్లోకి మూడు సార్లు రివాల్వర్ పేల్చాడు లైనింజెన్.

చీమలకు పెట్రోలు వాసన పడదు. కందకం దాటటానికి సందేహించాయి. ఆహారానికి కొదవలేనంత వరకూ ప్రమాదం కొని తెచ్చుకోవడమెందుకు? పైగా వాటికెవరి మీద రాగద్వేషాలు లేవు. అక్కడున్న చెట్లూ, పొదలూ, చిన్న జంతువులూ రెండు మూడు గంటల పాటు ఆకలి తీర్చగలవు.

సాయంత్రం వరకు చీమలన్నీ పెట్రోలు నింపిన కందకం దగ్గర పోగయ్యాయి. అవి అక్కడితో ఆగితే ఫర్వాలేదు. కొద్దిగా నష్టం జరిగినా బాధపడవలసిన అవసరం లేదు. ఆ రాత్రి ప్రశాంతంగా నిద్రపోయాడు లైనింజెన్. తను నిష్కారణంగా భయపడ్డాడు. చీమల నుంచి తను చదివినవన్నీ కట్టు కథలు. సెంట్రీ డ్యూటీలు చేస్తున్న వాళ్లు తప్ప మిగతా కూలీలు కూడా విశ్రమించారు. కలలో దుప్పి ఎముకలు కనిపించాయి. ఉలిక్కిపడి లేచాడు. ఇంకా తెలవార లేదు కానీ, తూర్పున కాస్త వెలుగొచ్చింది. పడకగది కిటికీలోంచి ప్లాంటేషన్‌ను పరికించాడు. నేల మీద పచ్చని గడ్డి కనిపించలేదు. పూతకొచ్చిన పంట లేదు. కనుచూపు మేర నల్లని తివాసీ కదిలివస్తున్నట్టుగా చీమలు.

ఇంత చిన్న కీటకాలే! వీటికెంత ఆహారం కావాలి? మొక్కలు సరిపోవు. మరింత రుచికరమైన జంతువులూ, మనుషుల కోసం వస్తున్నాయా? పెట్రోలు కొంత ఆవిరైంది. ఘాటు వాసన తగ్గింది. లైనింజెన్ వాటి కదలికను నిశితంగా పరిశీలించాడు. మిగిలిన పెట్రోల్ తను సద్వినియోగం చెయ్యాలి. కూలీలను వెనక్కు జరగమని చెప్పి అగ్గి పుల్ల వెలిగించి కందకంలో వేశాడు. ఒక్కసారి ఎగిసిన అగ్ని జ్వాలలు చూసి కూలీలు భయపడ్డారు. మంటల్లో చిక్కుక్కుని చీమలెట్లాగూ మాడిపోతాయి. కానీ, ఎంత సేపు మండుతుంది పెట్రోలు!

యుద్ధంలో ప్రతిఘటన ఎదురవుతుందని చీమలకూ తెలుసు. మంటలు ఆరి, నేల చల్లబడిన తర్వాత అవి ముందుక్కదిలాయి. అనేక వందల టాంకుల పెట్రోలుంటే బహుశా అవన్నీ భస్మమయ్యేవే. కానీ, ఉన్న పెట్రోలు అయిపోయింది. లైనింజెన్‌లో ఆత్మవిశ్వాసం సన్నగిల్లింది. ఆత్మరక్షణలో తనకు తెలిసిన చివరి ఆయుధం అదే! లక్షల చీమలు చస్తే కోట్లు పుట్టుకొస్తాయి. పరాజితులు



మృత్యు ఘడియలను వాయిదా వెయ్యగలరే కానీ తప్పించుకోలేరు. కూలీలు బెంబేలెత్తిపోయారు. మోకాళ్ల మీద కూర్చుని రెండు చేతులెత్తి దేవుణ్ణి ప్రార్థించారు. చీమలనూ, మనుషులనూ పుట్టించింది ఒకే దేవుడు. ఎవర్ని రక్షిస్తాడాయన?

కొందరు కూలీలు, మతి భ్రమించి, చీమల మీదికి తుపాకీలు పేల్చారు. మరికొందరు కాలువలో దూకి అద్దరికి పోవడానికి ప్రయత్నించారు. అంటే తమను తాము స్వచ్ఛందంగా చీమలకు ఆహారంగా సమర్పించుకొన్నారు. మొసళ్లూ, సొరచేపలూ, పిరన్హా (ఒకజాతి చేప)లూ అత్యంత క్రూరమైన జంతువులంటారు. ఒక్కసారి ఈ చీమలను చూస్తే తెలుస్తుంది. ఏవి ఎక్కువ ప్రమాదకరమో!

''ప్రాణాలు పోవడం ఖాయం.కానీ చచ్చేలోగా ఏదైనా చెయ్యాలి'' అనుకున్నాడు లైనింజెన్.

పంట ఎట్లాగూ నాశనమైంది. పొలం నీళ్లలో మునిగిపోతే మాత్రం నష్టమేమిటి? ఆనకట్టను పగలగొడితే నది నేరుగా ప్లాంటేషన్‌లోకి ప్రవహిస్తుంది. చీమల ప్రళయం కన్నా జల ప్రళయం మేలు. కానీ ఆనకట్ట దాకా చేరడమెట్లా? ఈ పని కూలీలకు పురమాయించి లాభం లేదు. ప్రాణాలకు తెగించి తానే అక్కడికి వెళ్లాలి. చీమలు తనను కరిచి చంపకుండా ఉంటే...

చింతాకు పడవల మీద చీమలు కాలువ దాటుతున్నాయి. ''నేను ఆనకట్ట దాకా పరిగెత్తాలి. కట్టతెగి నీళ్లు వచ్చేలోగా మీరు ఇళ్లపైకెక్కి నిలబడండి'' అంటూ ఆదేశాలిచ్చాడు లైనింజెన్. మోకాళ్ల దాకా లెదర్ బూట్లు వేసుకుని, చేతులకు గ్లౌస్ వేసుకుని, మెడా, తలా కాటన్ గుడ్డలతో చుట్టుకొని మీద పెట్రోల్ గుమ్మరించుకున్నాడు లైనింజెన్. కళ్లకు ఫైర్ ప్రూఫ్ గాగుల్స్‌పెట్టుకున్నాడు. పొగపోకుండా ముక్కుపుటాలలో దూది ఉండలు దూర్చుకున్నాడు. అదనపు రక్షణగా ముసలి కూలీ తను తయారు చేసిన కషాయాన్ని లైనింజెన్ చేత తాగించాడు. ఒక వేళ చీమలు కరిచినా విష తీవ్రత తగ్గుతుంది.

ఇతర కూలీలందరూ భయం భయంగా తమ యజమానికి వీడ్కోలు చెప్పారు. చీమల గుండా అంత దూరం నడవాలి.

లైనింజెన్ రెండడుగులు వేశాడో లేదో చీమలు ఒంటి మీద పాకడం ప్రారంభించాయి. పెట్రోలు వాసన గుప్పుమంటున్నది. తమ శత్రువులాగే అవి కూడా ప్రాణాలకు తెగించాయి. అతడు ఆనకట్ట చేరుకోలేకపోతే, నాలుగు వందల మంది మరికొన్ని గంటల్లో సజీవ సమాధి కావడం ఖాయం. లైనింజెన్ పొడగరి. పెద్ద పెద్ద అంగలతో పరిగెత్తాడు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఎక్కడో చీమ కుట్టినట్టే ఉంది. సగం దూరంలో మరిన్ని చీమలు షర్టులోకి దూరినట్టుగా గ్రహించాడు. నొప్పి భరించలేకుండా ఉంది. కానీ బతకటం ఎలా అని ఆలోచించిన మనిషి బాధను పట్టించుకోడు. శక్తినంతా కూడదీసుకొని పరుగులు తీశాడు. అయిదు వందల గజాలు మూడు వందలు.. రెండు వందలు...వంద...

ఆనకట్టు గోడ మీద చీమలు. పైకి ఎక్కడం ఎలా? పైన ఒక చక్రం ఉంది. అది తిప్పితే నదిలోని నీరు నేరుగా ప్లాంటేషన్‌లోకొస్తుంది. కాని చక్రాన్ని ముట్టుకోవడం అసాధ్యం. అన్నీ చీమలే. నిజానికి లైనింజెన్‌కు కూడా చీమలు పట్టాయి. చివరి ప్రయత్నంగా ఎగిరి చక్రాన్ని తన వైపు తిప్పి ప్లాంటేషన్‌లోకి నీళ్లొదిలాడు. తన సంగతేమైనా, కనీసం తనను నమ్ముకున్న కూలీలను. గుర్రాలను రక్షించాడు. పని ముగిసిందన్న వెంటనే బాధ తెలిసి వచ్చింది. ఇక క్షణమైనా ఆలస్యం చెయ్యకుండా నదిలో దూకాడు. కానీ నదిలో పిరాన్హాలుంటాయి. అయితేనేం అవి చీమలకన్నా ప్రమాదరకం కాదు.

చీమలు చేసిన గాట్లతో మొహమంతా రక్తసిక్తమైంది. గాగుల్స్ తీసి కళ్లు తుడుచుకున్నాడు.

ఆత్మరక్షణ కోసం మిగిలిన కొద్దిపాటి పెట్రోల్ కూడా తగలబెట్టారేమో, దూరంగా మంటలు కనిపించాయి. అంతలోనే ప్లాంటేషన్‌ను ముంచేసింది నీరు. క్రమ క్రమంగా నీటి మట్టం పెరిగింది. చీమలకు ఆత్మరక్షణ పద్ధతులు తెలియనివి కాదు. కానీ జల ప్రళయం వచ్చి లోకం ముగిసిపోతే? కీటకాలకు అదే యుగాంతం కదా!

*

**అనువాదం: ముక్తవరం పార్థసారధి**

